18వ
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,19 డిసెంబర్ 2024 8 పేజీలు

## విద్యుత్ బిల్లులు దహనం చేసి సిపిఎం నిరసన




**పెదపాడు,మేజర్‌న్యూస్ :** పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలను తక్షణం తగ్గించా లని, స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పెదపాడు లోని బండ్ల తూము సెంటర్ వద్ద విద్యుత్ బిల్లులు దహనం చేసి బుధవారం సాయంత్రం నిరసన వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్‌చార్జీలు తగ్గించా లని,ఆదానీతో విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భం గా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై వేయడం వలన పేద,సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి గుండపనేని సురేష్,నాయకులు లింగం కృష్ణా రావు,షేక్ కరీముల్లా,రెడ్డి లక్ష్మణరావు, సిపిఐ నాయకులు గన్ను వెంకటరావు పాల్గొన్నారు.

## నేటి నుండి 24 వరకు
# సుపరిపాలన వారోత్సవాలు

**- ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యం**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రశాసన్ గావోన్‌కి ఓర్ – 2024 కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఈ నెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే గుడ్ గవర్నెన్స్ వీక్ (జిజిడబ్ల్యూ) ప్రచార కార్యక్రమాన్ని ఏలూరు జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను అదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో గుడ్ గవర్నెన్స్ వీక్ (జిజిడబ్ల్యూ) ప్రచార ప్రణాళికపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రశాసన్ గావోన్‌కి ఓర్ – 2024 కార్యక్రమం నిర్వహణకు జిల్లాలో విస్తృమైన ప్రచారాన్ని,ప్రజల్లో అవగాహనను పెంచాల్సిన అవసరం వుందన్నారు. సామాన్య ప్రజలకు సమర్థవంతమైన సుపరిపాలన అందించి సకాలంలో వారి సమస్యలకు నాణ్యమైన పరిష్కారం అందించడమే ఈవారోత్సవాల ముఖ్య ఉద్దేశం. ఈప్రచార కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీలు వర్క్ షాపులు క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి నిర్వహించాల న్నారు. సుపరిపాలనపై అవగాహన కలిగించే విధంగా విద్యాసంస్థల్లో క్విజ్,వ్యాసరచన

- తరువాయి 2లో..





# క్రైస్తవుల అభివృద్ధి - సంక్షేమానికి
# రూ.150 కోట్లు

**- కేటాయించిన కూటమి ప్రభుత్వం - సెమీ క్రిస్టమస్ వేడుకలలో మంత్రి పార్థసారధి**

**నూజివీడు,మేజర్‌న్యూస్:** నూజివీడు పట్టణంలో గల ఆర్సిఎమ్ చర్చినందు బుధవారం నిర్వహించిన సెమీ క్రిస్టమస్ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రత్యేకఅతిథిగాహాజరై క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత మంత్రి కొలుసు పార్థసారధికి ఘనంగా స్వాగతం పలికిన చర్చిఫాదర్స్, సిస్టర్స్ అనంతరం ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌కట్ చేసి క్రైస్తవ సోదరులకు రాష్ట్ర మంత్రి పార్థసారథి అందజేశారు. ఆర్‌సిఎమ్ సంస్థ నుండి 10వతరగతి కళాశాల విద్యార్థులకు క్రిస్టిమస్ బహుమతులను మంత్రిఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా క్రిస్టియన్ సోదరుల అభివృద్ధి సంక్షేమానికి రూ. 150 కోట్లు కేటాయించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని, క్రైస్తవుల సంక్షేమానికి వారి అభివృద్ధికి, జెరుసలేము యాత్రకు,విదేశీ విద్యను

- తరువాయి 2లో..



## వైసీపీ నాయకులు,కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి

**- మాజీ హోం మంత్రి తానేటి వనిత**

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని, పార్టీ అధినేత వైఎస్ జగన్ నిర్దేశించిన పార్టీ కార్యక్రమాలను

- తరువాయి 2లో..

## 21న ఉమ్మడి ప.గో.జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక సమావేశం



- మిగతా 2 లో..

## పేరుపాలెం బీచ్ పర్యాటకులకు, మత్స్యకారుల భద్రతకు ప్రాధాన్యత



**- కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశం**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా మెరైన్, మత్స్యశాఖ అధికారులతో బుధవారం పేరుపాలెం బీచ్ పర్యాటకుల భద్రతపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బీచ్‌లో స్నానాలు చేసే వారి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈతగాళ్ళు ఏర్పాటు, బోట్లతో పహారా, ప్రమాద హెచ్చరిక బోర్డులు, తదితర చర్యలను తీసుకోవాలన్నారు. ఇస్రో రూపొందించిన పరికరాలను ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 40-60 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని, సముద్రంలో వేటకు వెళ్లే ఫిషింగ్ బోట్లకు ట్రాన్స్పాండర్స్ పరికరాలను బిగించుకోవడం వలన తుఫాను సమయాల్లో

- తరువాయి 2లో..






## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలోని రాగి వెర్లను దొంగిలిస్తున్న ముఠా అరెస్టు

**- రూ.6 లక్షల విలువైన రాగి, వారు ఉపయోగించిన వాహనాలు స్వాధీనం**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివకిశోర్ ఆదేశాలు మేరకు, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ అధ్వర్యంలో, భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు.జె విల్సన్

- తరువాయి 2లో..

# ఆర్‌టిసి చైర్మన్ అప్పలనాయుడుతో జై భీమ్ కమిటీ, ఎన్ఎంయు నాయకుల భేటీ





**విజయవాడ/ఏలూరు,మేజర్ న్యూస్ :** విజయవాడలోని ఆర్‌టిసి జోనల్ చైర్మన్ ఛాంబర్ నందు జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీఎస్ఆర్టీసీ, ఎన్ఎంయు నాయకులు. తొలుత రెడ్డి అప్పల నాయుడును భారీ గజమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం విజయవాడలోని అంబేద్కర్ భవన్లో నూతనంగా ఏర్పడిన జోనల్ కమిటీ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ జై భీమ్ అసోసియేషన్‌ని రాష్ట్ర కార్యవర్గం జోనల్ చైర్మన్‌తో పరిచయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈకమిటీకి అధ్యక్షులుగా కొత్తపల్లి బాబురావు (కండక్టర్ ఏలూరు డిపో),కార్యదర్శిగా నక్కారామారావు (కండక్టర్ అమలాపురం డిపో),ట్రెజరర్‌గా సి.హెచ్. రామారావు (కండక్టర్ రాజమండ్రి డిపో),వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.కె.ఎన్. మీరా (తిరువూరు డిపో) ఏకపక్షంగా ఎన్నికయ్యారు. వీరికి జోనల్ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్టీసీ కార్మికుల సమస్యలపై జోనల్ చైర్మన్ కీ మెమోరండం ఇవ్వడం జరిగినది. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రత్తిపాటి కిరణ్ బుజ్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బివి ఎస్ఎస్ నారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఎం.జయ రాజు,ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు బి.నాగ రాజు నాయక్, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి టి.వి.జి రెడ్డి,ఎపిఎస్ఆర్‌టిసి, ఎన్ఎంయు జోనల్ సెక్రటరీ అడపా వెంకట రామారావు, ప్రెసిడెంట్ డిఎంఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేరుపాలెం బీచ్ పర్యాటకులకు, మత్స్యకారుల భద్రతకు ప్రాధాన్యత

మొదటిపేజి తరువాయి

బోట్లు ఏప్రాంతంలో ఉన్నది సులువుగా తెలుసుకోవచ్చన్నారు. ఈ విషయంపై మత్స్యకారుల్లో అవగాహన కల్పించాలని సూచిం చారు. అంతర్వేది మెరైన్ పిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏఎన్ఎం మూర్తి సముద్ర పర్యాటకుల ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై ప్రతిపాదనలను సభలో వివరించారు. మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎల్ ఎల్ ఎన్ రాజు మత్స్య రంగం బలోపేతానికి అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, కోస్టల్ స్టేచ్ మెరైన్ అడిషనల్ ఎస్పీ జిబిఆర్ మధుసూదన రావు,అంతర్వేది మెరైన్ పిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏఎన్ఎం మూర్తి, మత్స్య శాఖ ఏడి ఎల్ ఎల్ ఎన్ రాజు,కాకినాడ కోస్టల్ గార్డ్ ఎస్.పి గుప్తా, ఐబి డిసిఐఓ సందీప్ సుదర్శన్, మెరైన్ ఎస్ఐ నాగార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు,కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి

మొదటిపేజి తరువాయి

సక్రమంగా నిర్వర్తించాలని రాష్ట్ర మాజీ హోంమంత్రి తానేటి వనిత అన్నారు. కొయ్యలగూడెం మండలం రాజవరం పంచాయతీ గంగవరంలోని ఓ పాత్రికేయుడు ఇంటి వద్ద మంగళవారం జరిగిన శుభకార్యక్రమంలో వనిత, చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల వైఎస్సార్ సీపీ పార్టీ ఇన్-చార్జి జెట్టి గురున్నాథరావు అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంగవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు కండెల్లి సత్యనారాయణ ఇంటి వద్ద పార్టీ శ్రేణులతో కొద్దిసేపు మాట్లాడి, వారి మంచి చెడ్డలు తెలుసుకున్నారు. ఈ శుభకార్యాయనికి పోలవరం మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు, గోపాలపురం మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వేరువేరుగా పాల్గొన్నారు. కొయ్యలగూడెం యంపీపీ గంజిమాల రామారావు, స్థానిక సర్పంచ్ యేలేటి చిన తురకయ్య, స్థానిక యంపీటీసీ సభ్యులు, మండల వైసీపీ నాయకులు దాసరి విష్ణు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చనుబండ,నరసింహారావు పాలెం గ్రామాల్లో

# రెవెన్యూ సదస్సులు





**చాట్రాయి,మేజర్ న్యూస్ :** మండలంలో బుధవారం చనుబండ,నరసింహారావు పాలెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులులో ప్రజల నుండి 10ఆర్జీలు వచ్చాయని తాసిల్దార్ ప్రశాంతి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి,తెలుగుదేశం పార్టీ నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు,నరసింహారావు పాలెంలో కట్ట దుర్గ,యాదవ్ అందె.కృష్ణ. పుచ్చకాయల నోబుల్ రెడ్డి. పలువురు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బుధవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రకాష్ బాబు మాట్లాడుతూ వివిధ సంస్కృతులు, సాంప్రదాయాలకు నెలవైన భారతదేశంలో తక్కువ సంఖ్యలో ఉన్న తరగతుల వారిని మైనారిటీలుగా పరిగణిస్తామని అన్నారు. జాతీయ మైనారిటీల కమిషన్ చట్టం, 1992 చట్టంలోని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ చట్టం ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు (జొరాస్ట్రియన్) మరియు జైన మతాలకు వర్తిస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 29 మరియు 30 అధికరణలు మతపరమైన, సాంస్కృతిక మరియు భాషాపరమైన మైనారిటీల హక్కులను పరిరక్షిస్తాయని, వారి వారసత్వం మరియు సంస్కృతిని సంరక్షించడానికి, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికీ విద్యను అందించేందుకు వీలు కల్పిస్తాయని తెలిపారు. మతం, భాష, సంస్కృతల ఆధారంగా మైనారిటీల పట్ల వివక్ష చూపించడం తగదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

మైనారిటీలకు, సామాన్య ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని అన్నారు. సీనియర్ న్యాయవాది పి.శ్రీనివాస్ రాజ్యాంగంలోని మైనారిటీల సంబంధిత అధికారణల గురించి అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మైనారిటీల ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ ఎమ్ .సునీల్ కుమార్, మైనారిటీ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలు అభివృద్ధి ఆవశ్యకతపై శిక్షణ

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** పంచాయతీలు అభివృద్ధి ఆవశ్యకతపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికిఅధికారులు శిక్షణఇవ్వడం జరిగింది. మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలోఎంపీడీవో యాదగిరరేశ్వర రావు ఆర్ డబ్ల్యూ ఎస్(ఏఈ),ఈఓ పిఆర్‌డి, ఏపీఎం,ఏపీఓ పాల్గొని పంచాయతీల అభివృద్ధి ఆవశ్యకత పై. శిక్షణఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈటీసీ సామర్లకోట నుండి అబ్జర్వర్ నిహారిక పాల్గొని తగ్గు సూచనలు చేశారు.

# నేటి నుండి 24 వరకు సుపరిపాలన వారోత్సవాలు

మొదటిపేజి తరువాయి

,వక్తృత్వ పోటీలను నిర్వహించాలన్నారు. ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి విజయగాధలతో కూడిన వీడియోలను ,ఫోటోలను సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం సంబంధించి ఆయా జిల్లా అధికారులు సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించిన కనీసం మూడు విజయగాధలను పొందుపరచాలన్నారు. ఈ నెల 23వ తేదీన సుపరిపాలన వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా గోదావరి సమావేశం మందిరంలో వర్క్‌షాప్‌నిర్వహించేందుకుచర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఇంచార్జ్ జెడ్పి సీఈవో,డిఆర్‌డి ఏపిడి డా.ఆర్.విజయరాజు, సోషల్ వెల్ఫేర్ జె వి.జయప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ,ఐసిడిఎస్ పిడి పి.శారద,డ్వామాపిడి సుబ్బారావు, పిడి ఆర్ఐఓ చంద్రశేఖర్, డీపీఆర్వో రామచంద్రరావు తదితరులు హాజరయ్యారు.

## క్రైస్తవుల అభివృద్ధి - సంక్షేమానికి

# రూ.150 కోట్లు

మొదటిపేజి తరువాయి

అభ్యసించేందుకు ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించిందని వాటిని క్రైస్తవ సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .గతంలో క్రిస్టియన్ సోదరులకు అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఇచ్చింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు అని తెలిపారు. ఏసుప్రభు ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్ధించానన్నారు. ప్రభు వారి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా , రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి వెలుగులు నింపాలని విజయాలు సిద్ధించాలని ప్రభువును ప్రార్ధించానన్నారు. ఏసుప్రభు వారిఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు.ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు, తెలుగుదేశం కూటమి నాయకులు చర్చి ఫాదర్లు సిస్టర్స్, చర్చి పెద్దలు ఇళయరాజా,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలోని రాగి వెర్లను దొంగిలిస్తున్న ముఠా అరెస్టు

మొదటిపేజి తరువాయి

పర్యవేక్షణలో,ద్వారకా తిరుమల ఎస్ఐ వారి సిబ్బందితో కలసి సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి ద్వారకాతిరుమల, భీమడోలు, లక్కవరం, తడికలపూడి, టీ.నరసాపురం పోలీస్ స్టేషన్ పరిధిలలో దొంగిలించిన మొత్తం 41 ట్రాన్స్ఫార్మర్లలోని రాగి వైర్లను దొంగిలించిన ముగ్గురు నేరస్తులనుఅరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ బుధవారం విలేకరులకు తెలిపారు. 17వ తేదీ రాత్రి సమయంలో ద్వారకా తిరుమల ఎస్ఐ నిందితులను అరెస్టు చేశారు. ముద్దాయిలు ముగ్గురూ సొంత బావా, బావ, మరుదులు అని తెలిపారు. వారు ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులోని రాగి వైర్లను దొంగిలించిన తర్వాత జంగారెడ్డిగూడెం లోని ఉక్కుర్తి వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి చెందిన పాత ఇనుప సామాన్ల కొట్టులో అమ్ముకున్నట్లు నిర్ధారించారు.ఉక్కుర్తి వెంకటేశ్వరరావు వద్ద నుండి సుమారు 539 కేజీ ల కరిగించబడిన రాగి వైర్ల దిమ్మెలను 100 కేజీ ల రాగి వైర్లను, మొత్తం 639.75 కేజీల రాగిని స్వాధీనపరచుకోని, నిందితుల వద్ద దొంగతనానికి ముందు ఎడ్జ్ ఫీజులను తొలగించుటకు ఉపయోగించే ఇనుప కొక్కెం తొడగబడిన ప్లాస్టిక్ పైపు,రెండుఇనుప రెంచులు,వారు వాడిన వాహనా లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.స్వాదీనపర్చుకున్న మొత్తం రాగి విలువ: రూ. 6 లక్షల,39వేల 750 అని వివరించారు.

**- నిందితులవివరాలు -**మానుకొండ వెంకటరావు, జి.కొత్తపల్లి గ్రామం. ద్వారకాతిరుమల మండలం. ముగ్గళ్ళ దుర్గాప్రసాద్, జంగారెడ్డిగూడెం గ్రామము, మండలం.ముగ్గళ్ళ శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం గ్రామము మండలం.ఉక్కుర్తి వెంకటేశ్వరరావు, తండ్రి సూరిబాబు,జంగారెడ్డి గూడెం.అని ఎస్పి వివరించారు.

# శ్రీ సాయి స్వచ్ఛంద సంస్థ సేవలకు ప్రశంసలు

**– విద్యార్థులు,రోగుల కోసం 4 వేడినిటీ సరాఫరా యంత్రాలు అందజేత**



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** విద్యా వ్యాప్తికి సేవ కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ శ్రీ సాయి స్వచ్ఛంద సేవా సంస్థ(శ్రీ సాయి హెల్పింగ్ హాండ్స్ సంస్థ) సేవలు అభినందనీయమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. శీతాకాలం, విద్యార్థుల ఇబ్బందులు, సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే గర్భిణీలు,బాలింతలు పడుతున్న ఇబ్బందులను గమనించిన సంస్థ యాజమాన్యం మండల పరిషత్ అధికారి సిఫార్సు మేరకు పూళ్ళ బాలికల ప్రత్యేక వసతి గృహానికి చెందిన విద్యార్థి నులకు వేడి నీటి సరఫరా కోసం,భీమడోలు వచ్చేసరికి వచ్చే రోగులకు చికిత్సలో భాగంగా వేడి నీరు సరఫరా చేసే వేలాది రూపాయల విలువ గల నాలుగు వేడినీటి సరఫరా యంత్రాలను భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం వేదికగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అందజేశారు. మండల పరిషత్ అధికారి చే ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యులకు, పూళ్ళ బాలికల ప్రత్యేక వసతి గృహం నిర్వాహకులకు అందజేశారు. ఆరోగ్య కేంద్రం తరపున వైద్యులు డాక్టర్ శ్రీలత, డాక్టర్ అపర్ణ వాటిని అందుకున్నారు. అనంతరం అతిధులు ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మోహనరావు,జి కృష్ణ మాట్లాడుతూ,రెండుసంవత్సరాల క్రితం ఏలూరు పరిసర ప్రాంతాలకు చెందిన నలుగురు ఉపాధ్యాయులు సభ్యులుగా సంస్థను ఏర్పాటుచేసి ప్రతినెల సేవాకార్యక్రమాలను చేపట్టటం ప్రారంభించామన్నారు. ప్రస్తుతం సభ్యుల సంఖ్య నలుగురు నుంచి 79 కి చేరిందన్నారు. దీనితో సేవా కార్యక్రమాలను ప్రతినెల మరింత విస్తృత స్థాయిలో చేపట్టే అవకాశం లభించిందన్నారు. దీనిలో భాగంగా ప్రతిభ కలిగి సాధారణ విద్యతో పాటు, సాంకేతిక విద్య చదివే విద్యార్థులు ఫీజులు కట్టలేక పోతే వారి తరపున పూర్తిస్థాయి ఫీజులు చెల్లించి వారి విద్యాభ్యాసానికి అడ్డు లేకుండా సహకరిస్తున్నామన్నారు. ఇదేవిధంగా అనారోగ్యం కారణంగా చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు నగదు సహాయాన్ని అందజేస్తున్నామన్నారు. ఇదేవిధంగా ప్రజలకు ఉత్తమ సేవలను అందించే భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం వంటి సంస్థలు కొనసాగించేందుకు అవసరమైన పరికరాలను సమకూర్చున్నట్లు తెలిపారు. ఏలూరు జిల్లా పరిధిలో ఈ తరహా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ సమస్యలను సంస్థ సభ్యుల దృష్టికి తెస్తే ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలతో స్ఫూర్తి చెందిన భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రానున్న కాలంలో సంస్థ చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వామి నవుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భీమడోలు మండల విద్యాధికారులు శ్రీనివాసరావు, భాస్కరరావు,శ్రీ సాయి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ కు చెందిన సభ్యులు ప్రకాష్, గుంటూరు శ్రీనివాసరావు, ఇ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ముగిసినా శిక్షణ తరగతులు



**కుక్కునూర్,మేజర్‌న్యూస్ :**మండలంలో గల ఎంపీడీఓ కార్యాలయం లో సుస్థిర అభివృద్ధి లక్ష్యలుపై ఈ నెల 12 13 న మొదటి బ్యాచ్ కి 17,18న రెండవ బ్యాచ్‌కి శిక్ష ణ కార్యక్రమా లు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీడీఓ నరసింహారావు మాట్లాడుతూ 2030 నాటికీ ప్రభుత్వం నిర్దేశించిన 9 లక్ష్యల్ని 17గోల్స్‌ను చేరుకునే విదంగా అధికారులు కృషి చేయాలనీ వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ లక్ష్మి కుమారి ఏపీఎం భానుమతి యంఆర్‌సి రమేష్ సచివాలయం అధికారులు పంచాయతీ కార్యదర్శులు హెల్త్‌డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.

# 20న నూజివీడులో మెగా జాబ్ మేళా

**– సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పార్థసారథి పిలుపు**

**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడులో ఈ నెల 20వ తేదీన నిర్వహించే మెగాజాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పిలుపు నిచ్చారు.బుధవారం నూజివీడులో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ డిసెంబరు 20 తేదీన ట్రిబుల్ ఐటిఐ, కళాశాలలో ప్రభుత్వం నిర్వహించే మెగా జాబ్ మేళాను నియోజకవర్గములోని ప్రతీ ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో ప్రముఖ బహుళ జాతి కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ జాబ్ మేళాకు 10వ తరగతి, ఐ,టి,ఐ, డిప్లొమా, డిగ్రీ,ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు అందరూ పాల్గొని వారి జీవితానికి బంగారు భవిషత్ కు,బాటలు వేసుకోవాలని అన్నారు.

ఈ మెగా జాబ్ మేళా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేలాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మెగా మేళాను రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డవలప్మెంట్, మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో జరుగుతుంది.

# గిరిజన గ్రామాల్లో మమ్మురంగా సీసీ రోడ్లు



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** స్థానిక మండలంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో గిరిజన గ్రామాల్లో సైతం రహదారి సిసి రోడ్ల నిర్మాణం పనులు జోరుగా కొనసాగుతున్నాయి.స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని కుక్కునూరు పంచాయతి వంజంవారి గుంపు రోడ్డులోని సీసీ రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంబించారు. వైసీపీ ప్రభుత్వం లో నోచుకోని రోడ్డు నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వము వచ్చిన ఆరు నెలలలో మండలంలోని గిరిజన గూడెలలో సైతం అభివృద్ధి, రహదారి పనులు ఊపందుకున్నాయి. ఇలా వేగవంతంగా రహదారి, అభివృద్ధి పనులు ప్రారంభం అవ్వడం సంతోషంగా ఉంది అని రానున్న కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పల్లె అభివృద్ధి కృషి చేస్తున్న విధంగా మా మండలంలో కూడా డోలి రహిత రోడ్డు నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా టీడీపీ మండలం అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు తెలిపారు. అలానే జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహకారంతో మిగిలిన సీసీ రోడ్డు పనులు పూర్తి చేసి అభివృద్ధి పనులు పరుగులు పెట్టిస్తామని తెలిపారు. అలానే ఎంపీ పుట్టా మహేష్ కుమార్,ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ సహకారంతో మండల మరింతగా అభివృద్ధి చెందుతుంది అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, జనసేన పార్టీ అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, రమణారాజు, పులి శ్రీను, శీలం లక్ష్మయ్య, కొవ్వసునాగార్జున, మదకందుర్గయ్య, వెంకటేశ్వర్లు, జనసేన ఉపాధ్యక్షుడు మంత్రి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నరు.

## విద్యుత్ వాడకంలో పొదుపును పాటించాలి



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్:** ప్రజలందరూ విద్యుత్ వాడకంలో పొదుపును పాటించి, జాతీయ ఇంధన పొదుపు ఉద్యమాన్ని ప్రోత్సహించాలని విద్యుత్ శాఖ కొయ్యలగూడెం ఏడీఈ బివి గోపాలకృష్ణ కోరారు. జాతీయ ఇంధన వారోత్సవాల్లో భాగంగా గవరవరం విద్యుత్ ఏడీ కార్యాలయం నుంచి కొయ్యలగూడెం ప్రధాన సెంటర్ వరకూ విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొయ్యలగూడెం ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి విద్యుత్‌ను ఆదా చేద్దాం – పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ గోపాలకృష్ణ, కొయ్యలగూడెం ఏ.ఈ. ఎస్.వి.రామారావు, బయ్యనగూడెం ఏ.ఈ. పి సాంబయ్యలు కూడా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగానికి కృషి చేయాలి



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అధికారులు, స్థానిక గ్రామ స్థాయి ఉద్యోగులు ప్రజలలో ఎల్.ఎస్.డి.జి పథకాన్ని ప్రచారం చేసి ప్రజలలో అవగాహన కల్పించాలని జంగారెడ్డి గూడెం డివిజనల్ అభివృద్ధి అధికారి, కొయ్యలగూడెం, జంగారెడ్డి గూడెం మండలాల ప్రత్యేక అధికారి రాజు పిలుపునిచ్చారు. కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన ఎల్.ఎస్.డి.జి శిక్షణ, అవగాహన రెండవ దశ శిక్షణ తరగతుల్లో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన తదితర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో ఉద్యోగులు ప్రచారం చేయాలని ఆయన సూచించారు. సహకార సంఘాలు, వివిధ కార్పొరేషన్ల నుండి ఆయా వర్గాలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, వాటి ద్వారా లభించే నగదును సరైన మార్గంలో వినియోగించుకుని స్వయం ఉపాధి పథకాలు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి వివిధ శాఖల గ్రామ స్థాయి ఉద్యోగులు, అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వేదికపై స్థానిక ఎంపీడీఓ కె.కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వితంతువులకు చీరలు పంపిణీ



**కైకలూరు, మేజర్ న్యూస్,** కైకలూరు మండలం రాచపట్నం గ్రామంలో ఏలోహిమ్ వర్షిప్ సెంటర్ పాస్టర్ జెకర్యా దైవజనురాలు నిరంజని ఆధ్వర్యంలో యేసుక్రీస్తు జన్మదిన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్లు క్రాంతి , బి వి ఎమ్ రాజు, అబ్రాహాము, మరియదాసు, సమూయేలు, రాజేష్ ఇంకా మరికొందరు దైవసేవకులు పాల్గొని దైవ సందేశాన్ని అందించారు. ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు జక్కుల విజయకుమార్,మానికొండ రాజారావు విచ్చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని పరిష్కరించుకొని కంచర్ల ఏమేలియమ్మ వారి కుమారుడు యేసురత్నం వారి సతీమణి బేబీ 20 చీరలు భర్తను కోల్పోయిన వారికి కూటమి నాయకులు దైవజనులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగినది. తదనంతరం కేక్ కట్ చేయడం చిన్నపిల్లల నృత్యాలతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని సంఘ పెద్దలు యూత్ వారు ఘనంగా నిర్వహించారు.

# ప్రాణదాత చింతమనేనికి కృతజ్ఞతలు తెలిపిన బాలుడి కుటుంబం



పెదవేగి,మేజర్ న్యూస్ : తమ కుమారుడికి ప్రాణదాతగా నిలిచిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరులోని సెయింట్ జేవియర్ హాస్టల్‌లో ఈ ఏడాది జులై నెలలో సహచర విద్యార్థి చేసిన పెట్రోల్ దాడిలో గుడివాక లంక గ్రామానికి చెందిన ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. అయితే హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల బాలుడు గాయపడిన ఘటనలో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాలుడిని మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించి ప్రాణహాని లేకుండా చూడాలని, బాలుడికి ఎలాగైనా అత్యుత్తమ చికిత్స అందించి కోలుకునేలా చేయాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు. బాలుడి చికిత్సకు అన్ని విధాల అండగా నిలిచారు. ఈ నేపథ్యంలో దాదాపు 5నెలల చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన బాలుడు,ఇంటికి వెళ్లటం కన్నా ముందుగా తనకు ప్రాణ దాతగా నిలిచిన ఎమ్మెల్యేని చూడాలని కోరగా,బాలుడి కుటుంబ సభ్యులు దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్ ని బాలుడితో సహా కలిసి తమ బిడ్డకు అన్ని విధాల అండగా నిలిచిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ బాలుడికి అన్ని విధాలా అండగా ఉంటామని, ఇతరత్రా చికిత్స అవసరాలు ఉన్న అదేవిధంగా మెరుగైన విద్యా సౌకర్యాన్ని అందించే విధంగా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు, సహా పలువురు కూటమి నాయకులు, గుడివాకులంక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

### : సిపిఎం నాయకులు

ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల కేంద్రము ఆగిరిపల్లి పెద్ద కోటాయి సెంటర్ లో బుధవారం సిపిఎం నాయకులు పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీలను ఎత్తివేయాలని స్మాట్ మిటర్లను బిగించకూడదని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సిపిఎం నాయకులు జి రాజు, సిపిఎం మండల కార్యదర్శి శివానగరాజు, ముత్యాల నరేష్, శుభకర్ భాషా,ఉలక్కయ్య,, రవీంద్రా,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే - స్మార్ట్ మీటర్లు తొలగించకపోతే ఉద్యమం

### – విద్యుత్‌పై పోరాటం తప్పదు – ప్రభుత్వ పతనం తథ్యం




ఏలూరు,మేజర్‌న్యూస్ : పెంచిన విద్యుత్ చార్జీలు,ట్రూ అప్ చార్జీలు తగ్గించకపోతే, స్మార్ట్ మీటర్లు తొలగించకపోతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని, ప్రభుత్వ పతనం తథ్యమని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక ఆర్.ఆర్. పేటలో గల పవర్ పేట రైల్వే స్టేషన్ వద్ద నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లుల దగ్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిన రవి మాట్లాడుతూ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాన్ని వ్యతిరేకించి, విద్యుత్ చార్జీలు పెంచబోమని వాగ్దానం చేసి, సాక్షాత్తు లోకేష్ స్మార్ట్ మీటర్లు బిగింపును వ్యతిరేకిస్తూ, వాటిని పగలగొట్టిన విషయాలను తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్నికి గుర్తు చేశారు. ఏరు దాటేవరకు ఏరు మల్లన్న – ఏరు దాటకా బోడి మల్లన్న అనే చందంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. తక్షణమే ఈ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విద్యుత్ పోరాటాలు సాగిస్తామని రవి హెచ్చరించారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి. ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వామపక్ష పార్టీలు, ముఖ్యంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన విద్యుత్ పోరాటాన్ని, ఆ తర్వాత వచ్చిన ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబు ప్రభుత్వాన్ని ఓడించిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ మాట్లాడుతూ ఒకవైపు స్వర్ణాంధ్రా ప్రదేశ్ ని నిర్మిస్తామని, విజన్ 2047 తెస్తామని చెబుతూనే మరో వైపు ప్రజలపై విద్యుత్ భారాలను మోపతున్నారని, ఇదేనా స్వర్ణంద్రాప్రదేశ్ అంటే అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా,పట్టణ నాయకులు గుడిపాటి నరింహారావు, ఎ.శ్యామలారాణి, కె.విజయలక్ష్మి, వివివిఎన్ ప్రసాద్, వై.ఎస్. కనకరవు, జి.రవికిషోర్, పి.ఆదిశేషు,ఎం.అరుణకుమారి, ఎం.ఇస్సాక్, ఎం.సత్యం, జి.గోపి తదితరులు పాల్గొన్నారు.

# బడేటి శ్రీహరిరావు,అమ్మానాన్నా ట్రస్ట్‌చే ఉచిత వైద్య శిబిరం





ఏలూరు,మేజర్‌న్యూస్ : సాటి మనిషికి సాయం చేయాలనే తలంపుతో సేవా కార్యక్రమాలను చేపట్టడం అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించారు.స్థానిక సత్యనారాయణ థియేటర్ సమీపంలోని ఒక ఫంక్షన్ హాల్లో బుధవారం బడేటి శ్రీహరిరావు ట్రస్ట్, అమ్మా నాన్నా చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 25వ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈశిబిరాన్ని ఎమ్మెల్యే బడేటిచంటి ప్రారంభించారు. శిబిరంలో వివిధ విభాగాల వైద్యనిపుణులు గుండె సంబంధిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు,బిపి, షుగర్ వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, వైద్యసేవలతో పాటూ, అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పదిమందికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో అమ్మానాన్నా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం అను ముందు వరుసలో ఉంటారని అభినందించారు. కేవలం వైద్యసేవలతో సరిపెట్టకుండా అవసరమైన వారికి మందులను అందించి, ఇంకా మెరుగైన వైద్యసేవలు అవసరమైన వారికి తగుసేవలందే విధంగా ఆలోచన చేయడం ఆదర్శనీయమన్నారు.

ఈ విషయంలో అవసరమైన వారికి ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా మెరుగైన వైద్యాన్ని అందించేలా తానుచర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే చంటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మానాన్నా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం అను,కో– ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం,ఎస్సెమ్మార్ పెద బాబు,టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, పూజారి నిరంజన్, బొద్దాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు శిరోధార్యం - ప్రభుత్వ విప్ నాయకర్



నర్సాపురం,మేజర్ న్యూస్ : ప్రపంచ మానవాళి రక్షణ కోసం ఏసుక్రీస్తు సిలువలో మరణించారని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో జరిగిన క్రిస్టమస్ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ప్రపంచంలోని క్రైస్తవులంతా ఈ పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుతారని, ఏసుక్రీస్తు బోధనలను శిరోధార్యముగా భావించి మంచితనం, మానవతా వాదం, ఎదుటివారికి సహాయపడటం తదితర అలవాట్లను ప్రతివారు నేర్చుకోవాలన్నారు. అనంతరంకేకు కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్, డిపో మేనేజర్జనసేన నాయకులు బందెల రవీంద్ర, వలవల నాని, నిప్పులేటి తారక రామారావు, వట్టిప్రోలు సతీష్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య యువజన సంఘంచే రూ.1లక్షా 60వేల విలువైన 8 కంప్యూటర్లు వితరణ



ఏలూరు,మేజర్ న్యూస్ : అవసరమైన వారికి దాతృత్వంతో దాతలందించే సేవలు ఎంతో విలువైనవని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపుతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు దాతలు ముందుకొస్తున్నారు. సేవ చేయాలనే తలంపుతో అనేకమంది అవసరార్ధులకు ఆపన్నహస్తం అందిస్తున్నారు. ఇదేక్రమంలో తాజాగా వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నగరంలోని 4 పాఠశాలలకు అవసరమైన 1లక్షా 60వేల రూపాయల విలువైన 8 కంప్యూటర్లను సమకూర్చారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా స్కూల్స్ ప్రతినిధులకు ఎమ్మెల్యే చంటి కంప్యూటర్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకొస్తున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో చేస్తోన్న సేవలు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకట రత్నం, టిడిపి నాయకులు మామిళ్ళపల్లి పార్ధసారధి, బెల్లపుకొండ కిషోర్, పూజారి నిరంజన్, బొద్దాని శ్రీనివాస్, ఆర్యవైశ్య ప్రముఖులు మదుపల్లి మోహన్ గుప్తా, తడికమళ్ళ సుబ్బారావు, వేమా కోటేశ్వరరావు, కొత్తగుండ శ్రీనివాస్, పయిడేటి రఘు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ చే స్టడీ మెటీరియల్ బహుకరణ



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని కొప్పర్రు గ్రామంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేశారు. స్వర్గీయ ఎస్సార్ పోలిశెట్టి జ్ఞాపకార్థం కుమారులు 62 మంది విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సార్ పాలిసెట్ కుమారులతో పాటు హై స్కూల్ విద్యా కమిటీ, ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ కట్టడాలు !

**– నిమ్మకు నీరెత్తినట్టుగా అధికారుల పనితీరు**

**– రాజకీయ నాయకుల అండదండలతో నిర్మాణాలు**



**కైకలూరు,మేజర్ న్యూస్ :** కైకలూరు పట్టణంలో జోరుగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. సామాన్యుడు ఇల్లు నిర్మించుకోవాలంటే సవాలక్ష నిబంధనలు వేసే పంచాయతీ అధికారులు పెద్ద పెద్ద భవనాలు నిర్మించే వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. అక్రమార్కులకు అడ్డుకట్ట వేసేవారే లేకుండా పోయారు. ఏ వీధిలో చూసినా రోడ్లను కబ్జా చేస్తూ పార్కింగ్కు సెల్లార్లను వదిలేయకుండా బాల్కానీలను పెంచి బహుళ అంతస్థులు నిర్మిస్తున్నారు. అనుమతులు ఒకదానికి తీసుకుంటూ.. నిర్మాణాలు మరో విధంగా చేపడుతున్నారు. ప్రధానంగా కైకలూరు బైపాస్ రోడ్డులో కడుతున్న భవనమే నిదర్శనం. ఇంత జరుగుతున్నా పంచాయితీ అధికారులు మూడ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అధికారులు చూసి చూడనట్లు వదిలేయడంతో అక్రమ కట్టడాలు కొనసాగుతూనే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. పంచాయితీ పరిధిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం జి ప్లస్ టూకే అనుమతి అని ప్రకటించినా అక్రమార్కులు 5 అంతస్థులు భవన నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు జీప్లస్ టూకు అనుమతి తీసుకొని ఐదు అంతస్థుల భవనాలను నిర్మిస్తున్నారు. ఈ విధంగా తప్పుడు అనుమతులతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిద్ర మత్తులో తూగుతు న్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మామూళ్లకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కొందరు పార్కింగు సెల్లార్స్ వదిలేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టి యథేచ్ఛగా అద్దెకు ఇచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలని స్థానికులు కోరుతున్నారు. ఏదిఏమైనా అక్రమ కట్టడాల నిర్మాణాలకు పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటారో ? చేతులు దులుపుకుంటారో వేచి చూడాలి.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలో జరుగుతున్న రహదారి మరమ్మతు పనులను ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ బుధవారం పరిశీలించారు. సుమారు 3 కోట్ల రూపాయలతో నర్సాపురం పట్టణం నుండి, కరింశెట్టి పాలెం వరకు నిర్మిస్తున్న రహదారి పనులను, పీచుపాలెంలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్తో ఆయన మాట్లాడుతూ, నర్సాపురం మండలంలో గల గ్రామాల నుండి పట్టణానికి అనుసంధానం గల, ప్రధానమైన రహదారి అని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, పనులను సక్రమంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు ప్రక్కన గల వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. రోడ్డు ప్రక్కన గల వ్యాపారస్తులకు ఏమైనా సమస్యలు ఉంటే, వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

# దోసపాడు పేదలు, దళితులకు ఫ్యామిలీ సర్టిఫికెట్స్

**చనిపోయిన వారికి మరణ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** దోసపాడు దళితులకు అర్హులైన అసైన్దారులకు ఫ్యామిలీ సర్టిఫికెట్స్ ,చనిపోయిన వారికి మరణ ధ్రువీకరణ పత్రాలు వారి వారసులకు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద డిఆర్ఓ విశ్వేశ్వర రావుకి వ్యవసాయ కార్మిక సంఘం,దోసపాడు భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దోసపాడులో దళితులు పేదలు గత 2 సంవత్సరాలపైగా వారి అసైన్డ్,సీలింగ్ భూములు పంచాలని ఆక్రమించుకున్న అక్రమ దారుల నుండి వారికి రక్షణ కల్పించాలని, భూములలో సాగుకు అవకాశం కల్పించాలని పోరాడుతున్న మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. తాతలు తండ్రులు చనిపోతే వారికి వారసులుగా ఉన్న మాకు చనిపోయిన వారి మరణ ధ్రువీకరణ పత్రాలు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములు చట్టం ప్రకారం అర్హులైన పేదలందరికీ భూ పంపిణీ ద్వారా భూములు పంపిణీ చేయాలని కోరారు. భూ సమస్యకు ఉన్న దానికి సంబంధించిన ఆధారాలు లేకపోవడంతో అధికారులు ఆ సమస్యను ఎక్కడ వేసిన గొంగళి ఎక్కడ అన్నట్లుగా పరిష్కారం చేయకుండా తాస్సారం చేస్తున్నారని దియబట్టారు. లేని పక్షంలో జనవరి 15 నుండి జరిగే భూ పోరాటంలో అధికారులు ప్రజాప్రతినిధులు రాబోయే కాలంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఓ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈ సమస్య తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్తానని వారి చేత పని జరిగేలా మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అంతగాని ఆనందరావు,డి.నాగేంద్రతో పోరాట నాయకులు రాజు, భూషణం లక్ష్మి,మాణిక్యం ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అఖండ అన్నసమారాధనతో ముగిసిన షష్టి మహోత్సవాలు





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** మండలంలోని సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్టి మహోత్సవాలు అఖండ అన్నసమారాధనతో ఘనంగా ముగిశాయి. ఈ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ను ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రుద్రరాజు గంగాశ్రీదేవి , ఉత్సవ కమిటీ సభ్యులు బొంగు రవికుమార్ , ఆలయ అర్చకులు వేదం మంత్రాలు, వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. శ్రీస్వామి వారికి విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించి భక్తులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, రైతు నాయకులు చలసాని జగన్మోహన్రావు,సర్పంచ్ పరసా విశ్వేశ్వర రావు , వీరంకి వెంకయ్య ,ఏఎన్ బాబు , యార్లగడ్డ గంగయ్య ,యర్రా రాంబాబు ,ఉత్సవ కమిటీ సభ్యులు వెనిగళ్ళ సురేష్ ,నీలంశివరమేష్,పరసా కృష్ణ ,బురుబోయిన సోవమ్మ ,కొట్టిసుబ్బలక్ష్మి, దగాని నాగలక్ష్మి,బెజవాడ నాగవెంకట రాధాకృష్ణ ,పరసా రమేష్,ఎన్డీఏ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## అధికార ప్రతినిధిగా గడ్డమణుగు రవికుమార్

**– పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు : ఎమ్మెల్యే బాలరాజు వెల్లడి**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పోలవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలపడటానికి తీవ్రంగా శ్రమించిన జనసేన పార్టీ జిల్లా నాయకులు గడ్డమణుగు రవి కుమార్కి వారి కష్టాన్ని గుర్తించి ఆయనకు జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గ స్పోక్స్ పర్సన్ గాను, జనసేనపార్టీ జిల్లా నాయకులు కరాటం సాయి చంద్రమోహన్ని డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్గా నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీచేసినట్టు బాలరాజు తెలిపారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# రెండే గోతులు - ప్రమాదాలు ఎన్నో?

**– జాతీయ రహదారి దుస్థితి**

**– దుమ్ము వలన ఆరోగ్యం,వ్యాపారం నష్టం**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** రెండే గోతులు ఉన్నాయి ప్రమాదాలు మాత్రం ఎన్నో జరుగుతున్నాయి ఆ జాతీయ రహదారి పైన అయినా అధికారులు మరమ్మత్తులు చేయడానికి మాత్రం ఇష్టపడటం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తల్లాడ దేవరపల్లి జాతీయ రహదారిలో మండలంలోని తాటాకులగూడెం జీలుగుమిల్లి గ్రామాల వద్ద రహదారిని మరమ్మతులు చేసేందుకు జాతీయ రహదారి అధికారులు రహదారిని యంత్రాల ద్వారా గోతులమయం చేసి దాన్ని నాణ్యమైన మెటీరియల్ తో నిర్మించకపోవడంతో పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఆ గోతులలో నిత్యం భారీ వాహనాలు మరమ్మతులకు గురవుతుంటే, ద్విచక్ర వాహనదారులు, కార్లు ప్రమాదాలకు గురవుతున్నాయి. భారీ వాహనాలు మరమ్మత్తులు వచ్చినప్పుడు లక్షల్లో ఖర్చు పెట్టాల్సి వస్తుందని వాహన యజమానులు గగ్గోలు పెడుతున్నారు. ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురైతే ప్రమాదానికి గురైన వ్యక్తుల అవయవాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు పేర్కొంటున్నారు. బుధవారం భారీ వాహనం మరమ్మతులకు గురికావడంతో బిజీగా ఉండే రహదారి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ తీవ్ర అసహన వ్యక్తం చేశారు.

దుమ్ముతో ఆరోగ్యం వ్యాపారం పాయె: ఈ రెండు చోట్ల వాహనాల వెంట వచ్చే దుమ్ముతో స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులు చెప్పటం ఎవరి తరం కాదు! దుమ్ముతో ఆరోగ్యం పాడవుతుంటే నిత్యవసర సరుకులు కొనేందుకు కాసేపు కూడా వ్యక్తి నిలబడలేని పరిస్థితి నెలకొంది. ఒకపక్క రహదారి వలన ప్రమాదాలు జరుగుతున్నాయి మరోవైపు వ్యాపారం లేక ఆర్థికంగా నష్టపోతున్నామని స్థానికులు గగ్గులు పెడుతున్నారు. ఈ జాతీయ రహదారి వలన ఆరోగ్యం వ్యాపారం రెండు పాయే! అధికారులు తక్షణమే రహదారికి మరమ్మతులు చేసి తమ ప్రాణాలు కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి



## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

**ఏలూరు,మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో కమ్యూనిజం ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమం ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన ఆర్.ఆర్. పేట స్ఫూర్తి భవన్ నందు జరిగినది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ డిసెంబర్ 26 నాటికి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి కాలిడుతుందని తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడినవి రెండే పార్టీలు ఒకటి కాంగ్రెస్ అయితే మరోటి సిపిఐ అని తెలిపారు. సిపిఐ పార్టీ నాయకులు లాఠీ దెబ్బలు తిని, జైల్లో మగ్గినా, మొట్టమొదట మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించి తమ ప్రాణాలను సైతం త్రుణ ప్రాయంగా విడిచిపెట్టిన పార్టీ సిపిఐ అని కొనియాడారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారతదేశంలో స్థాపించిన నాటి నుండి ఈ సంవత్సరం డిసెంబర్ 26 నాటికి 99 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి కమ్యూనిస్టు పార్టీ అనుబంధ ప్రజా సంఘాలు ఈ దేశంలో నిర్వహించిన స్వాతంత్ర ఉద్యమంలో,స్వాతంత్రా నంతరం దేశ ప్రజల కోసం,రైతులకి కార్మికులకి యువతకి మహిళలకి వారికి ఉన్న అనేక సమస్యల మీద పోరాటాలు చేసి వారికి అనేక హక్కులు కల్పించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సొంతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఏరియా కార్యదర్శి వర్గ సభ్యురాలు మావూరి విజయ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గొర్లి స్వాతి,అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి డి.శివకుమార్, విద్యార్థి నాయకులు ఎం.క్రాంతి కుమార్, నవీన్, మున్సిపల్ కార్మిక నాయకులు అలుగుల దాసు,ఎం సతీష్,ఆలూరి రమేష్,జిజ్జువరపు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అల్పపీడన ప్రభావంతో మెట్ట ప్రాంతంలో చలిగాలులు, వర్షపు జల్లులు

**–పగలు 24 నుండి 26 డిగ్రీల మధ్య – రాత్రి 15నుండి 18 డిగ్రీల ఉష్ణోగ్రతలు**



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కొయ్యల గూడెం పరిసర మెట్టప్రాంతంలో ఆకాశం మేఘావృతమై చలి గాలులు వీస్తూ, చీకట్లు కమ్ముకుంటున్నాయి. పగలు 24 డిగ్రీలు 26 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా రాత్రి సమయంలో 15 డిగ్రీలు 18 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. మంగళవారం ఉదయం నుంచి కారు మేఘాలు కమ్ముకున్న ఆకాశం సాయత్రం నాలుగున్నర గంటలకు వాతావరణం పూర్తిగా మారిపోయి ఉష్ణగ్రత 18డిగ్రీలకు పడిపోయింది. చిరుజల్లలతో ప్రారంభమై ఓ మోస్తరు వర్షం కురిసింది. చిరుజల్లులు పడుతూనే ఉన్నాయి. అసలే ఉష్ణోగ్రతలు పడిపోయి, వర్షం ప్రభావంతో చలిగాలులు మరింత తీవ్రం కావటంతో ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు గజగజలాడుతున్నారు. ఇప్పటికే ఇంటింటా జ్వరాలతో మూలుగుతున్న గ్రామాల్లో రోగులు ఈ వర్షం ప్రభావంతో మరింతగా ఆరోగ్యం క్షీణిస్తుందని భయపడుతున్నారు. మరోవైపు వ్యవసాయ భూముల్లో కొన్నిచోట్ల ధాన్యం రాశులు ఆరపెట్టుకుని, వాటిని పోగుచేసుకుంటూ వర్షం బారిన పడకుండా రైతులు తంటాలు పడుతున్నారు. పొగాకు తోటలకు కూడా ఈ వాతావరణం ప్రమాదంగా పరిగణించిందని, వర్షం ఎక్కువైతే తోటలు పూర్తిగా దెబ్బతిని, రైతుల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారుతుందని ఆందోళన చెందుతూ వాపోతున్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం నిరసన




**భీమడోలు,మేజర్ న్యూస్ :** విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం భీమడోలులో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. లింగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రసంగించిన లింగరాజు. ఆదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. స్మార్ట్‌మీటర్లబిగింపు మానుకోవాల న్నారు. ఆతరువాత విద్యుత్ బిల్లుల కాపీలను దగ్ధం చేసి తమ నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ భీమడోలు ద్వారకా తిరుమల మండలాల ఆర్గనైజర్ కట్టా భాస్కరరావు, భీమడోలు నాయకులు. ఎం పానకాలు, బీబీ, కేతా నాగయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రానికి తలమానికంగా భీమవరం పట్టణం





## – సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం సుందరీకరణ పనులుపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,మున్సిపల్ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. ఇప్పటికే ఏయే ప్రాంతాలలో ఏ యే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో ప్రణాళికలను రూపొందించడం జరిగిందని, ఆర్థిక వనరులను సమకూర్చేందుకు పలువురు దాతలతో కూడా చర్చించడం జరిగిందన్నారు. అమ్యూజ్మెంట్ పార్క్, లైవ్ డాల్ఫిన్స్ పార్క్, సైన్స్ పార్క్ తదితర పార్కులు నిర్మాణాలతో పాటు, ఉన్న పార్కుల అభివృద్ధి, ఖాళీ ప్రదేశాల్లో, రోడ్డు కూడళ్ళలో ఆకర్షణీయమైన కట్టడాలు, ఫౌంటెన్ లు, లైటింగ్, ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఏర్పాటు, డివైడర్స్ కు ఇరువైపులా అందమైన పెయింటింగ్స్, వెల్కమ్ ఆర్చిలు తదితరాల ఏర్పాటుకు ఆలోచన చేయడం జరిగిందన్నారు. భీమవరం అంటే ఒక ప్రత్యేకత రాష్ట్రమంతా తెలిసేలా ఆకర్షణీయమై కట్టడాలను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సెలవు దినాల్లో కుటుంబ సభ్యులు, పిల్లలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపడానికి సరైన ప్రదేశాలు,ఏర్పాటులు లేవన్నారు.

ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ కార్యక్రమమైనా పూర్తి చేయలేమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భీమవరం పట్టణం అభివృద్ధికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, లైన్ ఇంటర్నేషనల్ కె.కృష్ణంరాజు, మున్సిపల్ ఈఈ పి.త్రినాధ రావు, డిఈలు అప్పలరాజు, శ్రీనివాస్, రెహమాన్, ఏఈలు రవితేజ, శరత్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సర్పంచ్‌ల, సచివాలయ సిబ్బంది శిక్షణా తరగతులు




**భీమడోలు,మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీలలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనగా నాలుగు రోజుల పాటు రెండు విడతలగా పంచాయితీ సర్పంచులకు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన .శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయని, భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, శిక్షణా తరగతుల కోర్సు డైరెక్టర్ పద్మావతి దేవి తెలిపారు. దీనిలో పాల్గొన్న సభ్యులు వివిధ అంశాల పట్ల అవగాహన పెంచుకున్నారని, సందేహాలకు సమాధానాలు పొందారన్నారు. బుధవారం నిర్వహించిన ముగింపు తరగతుల నిర్వహణ కార్యక్రమాన్ని కోర్సు జిల్లా డైరెక్టర్ ప్రసంగి రాజుతో పాటు పంచాయతీ పాలనపై సామర్లకోట కేంద్రంగా నిర్వహిస్తున్న కేంద్రానికి చెందిన ఫ్యాకల్టీ ఎం చక్రపాణిరావు పరిశీలించి, తగు సూచనలు చేశారు. కోర్సు డైరెక్టర్ ,కోర్సు సహాయ డైరెక్టర్,పంచాయతీ విస్తరణ అధికారి ఎ.సుందరి శిక్షణా తరగతులు కొనసాగిన తీరును వారికి వివరించారు. నేటి శిక్షణలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనపై పంచాయతీరాజ్ ఎఇ, సామాజిక న్యాయం,భద్రత అంశాలపై వెలుగు ఎపిఎం.రత్నకుమారి, సమర్థవంతమైన పాలన అంశంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మహిళా స్నేహపూర్వక గ్రామాలపై వెలుగు ఎపిఎం. రత్నకుమారి సభ్యులకు వివరించారు.

# భూ సమస్యల పరిష్కారాలకు రెవిన్యూ సదస్సులు దోహదం



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** భూ సంబంధిత సమస్యల పరిష్కారాలకు రెవిన్యూ సదస్సులు ఎంతగానో దోహదపడతాయని రెవిన్యూ డివిజనల్ అధికారి కౌసర్ బానో అన్నారు. మండలంలోని రేలంగి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సరిహద్దులు, పాసుబుక్ సమస్యలు, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో రేలంగికి సంబంధించి 85 ఫిర్యాదులు అందినట్లు చెప్పారు. వీటిని అతి త్వరలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండలతాహిసీల్దార్ యమ్. సుందర్రాజు, అసిస్టెంట్ లీగల్ మెట్రాజీ డిపార్టమెంట్ ప్రత్యేక అధికారి నాగరాజు,సర్పంచ్, డిప్యుటీ తాహిసీల్దార్ బీ. మాలతి, రిసర్వే డిప్యూటీ తాహిసీల్దార్ కె. పోతురాజు, విఆర్ఓలు,విఆర్ఏలు పంచాయతీ,సచివాలయం సిబ్బందిపాలొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఐసిడిఎస్ పిడి శారద



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా నియమి తులైన పి. శారద శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారిని మర్యాదపూ ర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమాభివృద్ధికి, అంగన్వాడీల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 2013లో గ్రేడ్ వన్ సూపర్వైజర్ గా మహిళా శిశు సంక్షేమ శాఖలో ప్రవేశించిన వీరు 2015లో సిడిపిఓగా ఎంపిక కాబడి పలు జిల్లాల్లో పనిచేశారు. ఇటీవల అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది ఏలూరు జిల్లా ఐసిడిఎస్ పిడిగా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఈమె తూర్పుగో దావరి జిల్లా కొత్తపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు, సిడిపిఓగా విధులు నిర్వహించారు.

# రాష్ట్ర ప్రభుత్వ విజన్‌కు అనుగుణంగా బ్యాంకర్ల సహకారం

**– విరివిగా రుణాలు మంజూరు చేయాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన డిసిసి, డి.ఎల్.ఆర్.సి (బ్యాంకర్ల) సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజన్ కు అనుగుణంగా బ్యాంకులు జిల్లా అభివృద్ధికి సహకరించాలని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో రుణాల మంజూరులో జాప్యం చేయడం సరైనది కాదన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి 1,08,330 సిసిఆర్సి కార్డులు జారీ లక్ష్యం కాగా ఇప్పటివరకు 87,178 కార్డులను జారీ చేయడం జరిగిందన్నారు. రబీ సీజన్లో లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో రూ.361 కోట్లు పంట రుణాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ సీజన్లో రూ.410 కోట్ల పంట రుణాలు మంజూరు లక్ష్యం కాగా ఇప్పటికే రూ.162 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని,త్వరలో లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రతివారం మంగళ, బుధవారాల్లో రెండేసి గ్రామాలు చొప్పున నిర్వహించడం జరుగుతుందని అన్ని బ్యాంకర్లు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్.ఎం పి.సంగీత కుమారి మాట్లాడుతూ బ్యాంకర్లు కౌలుదారులకు రుణాలను అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఆర్థిక అంశాల అవగాహనపై సందేహాలు, సమాధానాలు, వయోవృద్ధులకు ఆర్థిక అక్షరాస్యత, ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలకు సంబంధించిన బుక్ లెట్స్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, ఆర్బిఐ ఏజీఎం ఆర్.కె. హనుమ కుమారి,యు బి ఐ ఆర్.ఎం పి.సంగీత కుమారి, నాబార్డ్ డీడీఎం టి.అనిల్ కాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకు కంట్రోలర్స్, బ్యాంకు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం సంతృప్తి చెందేలా ఉండాలి

**– వినతులపై సమీక్షించిన**

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో(పిజిఆర్ఎస్)లో అందిన అర్జీల పరిష్కారం అర్జీదారుడు సంతృప్తి చెందేలా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కార తీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ కె.వెట్ర ిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల పరిష్కార తీరును తాము స్వయంగా ఆడిట్ చేస్తామని తెలిపారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా సిఎంఒ,డిప్యూటీ సిఎం కార్యాలయాలకు వివిధ సమస్యల పరిష్కారంపై ప్రజలు అందించిన అర్జీల పరిష్కారంపై జిల్లాస్థాయిలో పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా పరిష్కారతీరు ఉండాలని స్పష్టం చేశారు. పరిష్కారతీరులో ఎటువంటి లోపం ఉండకూడదని అర్జీలు రీఓపెన్ కాకుండా పరిష్కరించాలన్నారు. అర్జీల్లో పేర్కొన్న అంశాలపై క్షుణంగా పరిశీలించి అవసరమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 21న ఉమ్మడి ప.గో.జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక సమావేశం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల అభ్యర్ధన మేరకు జెడ్పి చైర్ పర్సన్ ఈనెల 21వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు జెడ్పి సమావేశపు మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు జెడ్పి ఇన్ చార్జి సిఇఓ డా. ఆర్. విజయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమావేశానికి సభ్యులు, హాజరు కావాలని కోరారు. అదే విధంగా ఈనెల 21వ తేది శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ వారి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున సదరు సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

# 26న బడేటి బుజ్జి కాంస్య విగ్రహావిష్కరణ

**– బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే చంటి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి అని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులో నూతనంగా ఏర్పాటు చేస్తోన్న బుజ్జి కాంస్య విగ్రహావిష్కరణా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు నియోజకవర్గ అభివృద్ధిలో,ప్రజా సంక్షేమంలో తనదైన పాలనతో ముందుకెళ్ళిన మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి 5వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్మారకార్థం జెడ్పి సెంటర్‌లో స్మరణ క్షేత్రం పేరుతో బడేటి బుజ్జి కాంస్య విగ్రహ ఏర్పాటు పనులు ఫ్లాష్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను సైతం సిద్ధం చేశారు. 'సన్నిహితుడా సలామ్' అనే పేరుతో చేపట్టిన కార్యక్రమ బ్రోచర్లను ఎమ్మెల్యే బడేటి చంటి బుధవారం ఆవిష్కరించారు. స్థానిక పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, బడేటి అభిమానులు, ఫ్లాష్ టీం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బడేటి చంటి బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన సోదరులు బడేటి బుజ్జి చేసిన అభివృద్ధిని,చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

ప్రజల గుండెల్లో ఆయన సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఫ్లాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తోన్న బడేటి బుజ్జి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈ నెల 26వ తేదీన నిర్వహించ నున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, టిడిపి నాయకులు ఎమ్మార్డీ బలరాం, పెద్దిబోయిన శివప్రసాద్, ఇసుకపల్లి తాతారావు, బాబాజీ, పూజారి నిరంజన్, దాసరి ఆంజనేయులు, నెరుసు గంగరాజు, ఆర్నేపల్లి తిరుపతి, దాకారపు రాజేశ్వరరావు, బొద్దాని శ్రీనివాస్, మంచెం మైబాబు, తవ్వా అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీవో దాసి రాజు



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని భూమి సమస్యలను పరిష్కరించి, అర్హులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో దాసిరాజు అన్నారు. బుధవారంమండలంలోని లక్ష్మనేశ్వరం 2వ సచివాలయం దగ్గర జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ తిరుమాని వెంకటరాజు అధ్యక్షత వహించారు. సభలో ఆర్డీవో మాట్లాడుతూ రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించేందుకు రెవిన్యూ యంత్రాంగమంతా ఈ సదస్సులలో పాల్గొంటుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలోని సదస్సులకు విశేష స్పందన లభిస్తుందని, రైతుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి అన్నారు. తొందరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్డీవో రాజు తెలిపారు. తాసిల్దార్ రాజరాజేశ్వరి,ఆర్ ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసుల ఉక్కు పాదం



కుక్కునూర్,మేజర్ న్యూస్ : కుక్కునూరు సిఐ ఎం రమేష్ బాబుకు రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో కుక్కునూరు మండలం సీతారామ నగరం గ్రామ శివారులో కిన్నెరసాని నది ఒడ్డున గుట్టు చప్పుడు కాకుండా నాటుసారా తయారీ చేస్తున్న స్థావరాలపై దాడి చేసి సుమారు 1000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు,10 లీటర్ల నాటు సారాన్ని స్వాధీనం చేసుకున్నామని కుక్కునూరు వెలేరు పాడు ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజల యొక్క ఆరోగ్యానికి హాని కలిగించే నాటు సారా తయారు చేసి అమ్మకాలు చేసేన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కుకునూరు సీఐ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేసారు

## ప్రతి స్త్రీ మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**– ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావు ఎంపీడీవో**



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** ఎంపీడీవో కార్యాలయం నందు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమం రెండవ బ్యాచ్ ముగిసింది ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించి గ్రామ సుపరిపాలనకు గ్రామ అభివృద్ధికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు బాగా దోహదపడతాయని. అలాగే ప్రతి స్త్రీ మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు.పంచాయతీ కార్యదర్శులు అన్ని సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు వీరికి తొమ్మిదిథీమ్స్‌తోను. 17 గోల్స్ తోను కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈవో పి ఆర్ డి టీ మూర్తి బాబు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ లీగల్ అడ్వైజర్ పసుపులేటి దుర్గ మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు.ఆరుగురు ఎమ్ ఓటి లు ఒక్కొక్క తీమ్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్ డి. టి.మూర్తిబాబు.సిడిపిఓ సిహెచ్ ఇందిర. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. ఆర్డబ్ల్యూఎస్. ఏ ఈ సురేష్. ఏపిఎం ఎస్ వి ఆచార్యులు. ఐసిడిఎస్ సూపర్వైజర్ లు కె.మల్లేశ్వరి. మంగ. మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.